ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



మనీష్ సిసోడియాకు భారీ ఊరట

బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు

17 నెలల సుదీర్ఘ కాలంతరవాత విముక్తి

న్యూఢిల్లీ, ఆగస్ట్ 9 (ప్రభాత ఉదయం): సిసోడియాకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీం మంజూరు చేసింది. ఈ మేరకు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిరది. ఎక్సైజ్ పాలసీ కేసులో 17 నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తుది తీర్పును వెలువరించింది. ప్రతి సోమవారం దర్యాప్తు సంస్థ ముందు

..మిగతా 2లో

సంపుటి: 2 | సంచిక: 121 | పేజీలు: 5 | వెల: రూ.3/- | శనివారం 10 ఆగస్ట్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

తెలంగాణ.. ఇకపై ఫ్యూచర్ స్టేట్

అభివృద్ధికి చిరునామా అర్థంలో రేవంత్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్ట్ 9 (ప్రభాత ఉదయం): ఇకపై తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్ లైన్‌తో పిలుద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో ఫ్యూచర్ స్టేట్‌కు తెలంగాణ పర్యాయ పదంగా నిలుస్తుందని చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం.. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. టెక్ యూనికార్న్ సీఈవోలను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులను తెలంగాణకు ఆహ్వానించారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందామని సీఎం పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త బ్రాండ్ తీసుకొచ్చారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త నినాదాన్ని వీలైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇకపై రాష్ట్రానికి ఇదే ట్యాగ్‌లైన్‌గా నిలవనుందన్నారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ముందడుగు వేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసురావడమే

..మిగతా 2లో

అడోబ్ సీఈవో శంతన్ నారాయణ్‌తో సిఎం భేటీ

రాష్ట్రంలో ప్రాజెక్టులపై ఆసక్తి

హైదరాబాద్, ఆగస్ట్ 9 (ప్రభాత ఉదయం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రఖ్యాత అడోబ్ సిస్టమ్స్ సీఈవో శంతను నారాయణ్‌తో భేటీ అయ్యారు. ఫ్యూచర్ స్టేట్ తెలంగాణకు పెట్టుబడులు లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ప్రస్తుతం కాలిఫోర్నియాలోని పలువురు గ్లోబల్ బిజినెస్ లీడర్లతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. అడోబ్ సీఈవోతో సమావేశంలో సీఎం తోపాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 ఫ్యూచర్ సిటీ నిర్మాణం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు ప్రణాళికలపై శంతను నారాయణ్ ఆసక్తి కనబరిచారు. రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించారు. టెక్ విజనరీ శంతను నారాయణ్ ను కలుసుకోవటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

ఆగష్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ

వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన

రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ

ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

ఖమ్మం, ఆగస్ట్ 9 (ప్రభాత ఉదయం): రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం విరీడియాతో

..మిగతా 2లో

సుంకిశాలకు పూర్తి బాధ్యత కేటీఆర్‌దే

ఆదరాబాదరగా నాసిరకం నిర్మాణాలు కాళేశ్వరం, సుంకిశాలకు తండ్రీకొడుకులదే బాధ్యత

కాంగ్రెస్ ఎంపి మల్లు రవి ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 9 (ప్రభాత ఉదయం): సుంకిశాల దుర్ఘటనకు కెసిఆర్ ప్రభుత్వానిదే బాధ్యతని కాంగ్రెస్ ఎంపీ మల్లురవి ఆరోపించారు. చేసిందంతా చేసి ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు భారీగా చేరి రిటైనింగ్ వాల్ కూలిపోయిందని అన్నారు. నాసిరకంగా ప్రాజెక్టులు కట్టడం వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని చెప్పారు. కేటీఆర్ ఇష్టారీతిన తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ హయాంలో ఏంచేసినా అడిగేవారు లేరన్నట్లు

..మిగతా 2లో

నీట్-పీజీ పరీక్షను వాయిదా కుదరదు

వాయిదా పిటిషన్లను తిరస్కరించిన సుప్రీం

న్యూఢిల్లీ, ఆగస్ట్ 9 (ప్రభాత ఉదయం): నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ పరీక్షను వాయిదా వేసి విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమని వ్యాఖ్యానించింది. దేశంలో వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరేందుకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఈ తీర్పుతో షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఆదివారం ఈ పరీక్ష జరగనుంది. గత ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోంది. ఇప్పటివరకు పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే, నీట్-యూజీ 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం కావడంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా 185 నగరాల్లో ఆగస్టు 11న కంప్యూటర్ ఆధారిత విధానంలో రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

బంగ్లాలో హిందువులపై దాడులపై ఆందోళన

ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్ట్ 9 (ప్రభాత ఉదయం): కల్లోలిత బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు జరుగుతుండంపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనారిటీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీ నియమించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. 'బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని.. భారత్ – బంగ్లాదేశ్ సరిహద్దుపై ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడానికి మోదీ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులు, హిందువులతోపాటు ఇతర మైనారిటీ వర్గాల భద్రతకు సంబంధించి అక్కడి ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేపడుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో దక్షిణ బెంగాల్, త్రిపుర విభాగాల బీఎస్ఎఫ్ ఐజీ స్థాయి

..మిగతా 2లో

సుంకిశాల ప్రాజెక్టుపై అసత్య ప్రచారం

రిటైనింగ్ వాల్ కూలినా ఎందుకు దాచి పెట్టారు

సుంకిశాలతో నగర నీటి అవసరాలు తీర్చాం

నగర నీటికోసం చంద్రబాబు, వైఎస్ కృషి చేశారు

సుంకిశాల ఘటనకు సిఎం రేవంత్‌దే బాధ్యత

మంచి జరిగితే వారి ఖాతాలో..

లేకపోతే మా ఖాతాలోనా?

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, ఆగస్ట్ 9 (ప్రభాత ఉదయం): సుంకిశాల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టు ప్రారంభించా మని చెప్పారు. ప్రాజెక్టుకు పునరుజ్జీవం తెచ్చిందే భారాస ప్రభుత్వమని పేర్కొన్నారు. నాగార్జునసాగర్‌లో డెడ్‌స్టోరేజ్ ఉన్నా హైదరాబాద్‌కు నీటి కొరత రాకూడదనే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సాగు, తాగునీటి కోసం ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కృష్ణా నదికి నాలుగేళ్లు నీరు రాకపోయినా సుంకిశాల ప్రాజెక్టుతో నీటి ఇబ్బందులు రావు. బెంగళూరు, ఢిల్లీ, చెన్నైలో నీటి ట్యాంకర్ల కోసం ప్రజలు పోరాడుతున్నారు. హైదరాబాద్‌లో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి లేదు. నగరంలో 50 ఏళ్ల తాగునీటి అవసరాలకు సరిపడేలా ప్రణాళికలు చేశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సుంకిశాల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల హైదరాబాద్‌కు తీరని నష్టం. సుంకిశాల ప్రమాదం జరిగినప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ ఘటన గురించి సభలో ఎందుకు ప్రకటన చేయలేదని అన్నారు. కావాలనే దీనిని దాచి పెట్టారని మండిపడ్డారు. విపత్తు జరిగిన విషయం ప్రభుత్వానికి తెలియదా? తెలిసి కూడా నొక్కి పెట్టారా? వద్దని వారించినా ఒత్తిడితో గేట్లు బిగించారని ఇంజినీర్లు చెబుతున్నారు. హడావుడి పనులతోనే సుంకిశాల ప్రమాదం జరిగింది. ఇంజినీర్ల పర్యవేక్షణ, పురపాలక శాఖ అజమాయిషీ లేకుండా పనులు చేపట్టారు. సుంకిశాల ఘటనకు ముఖ్యమంత్రిదే బాధ్యత అని ఆరోపించారు. మంచి అయితే వారి ఖాతా, చెడు అయితే మా ఖాతాలో వేస్తున్నారు. కాంగ్రెస్ నేతలకు పాలన చేతకాదు. సుంకిశాలను భారాస బృందం సందర్శిస్తుంది. విశ్రాంత ఇంజినీర్లను కూడా సుంకిశాలకు తీసుకెళ్తాం. కాంగ్రెస్ నేతల చిల్లర ప్రచారానికి ప్రకృతే సమాధానం చెబుతుందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్ నగర త్రాగునీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టును నిర్మించారని

..మిగతా 2లో

ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

కాలేశ్వరంలో ప్రజల సొమ్ము లూటీ

సీతారామ ప్రాజెక్టులోనూ 8వేల కోట్లు కాజేశారు

ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన పొంగులేటి

ఖమ్మం, ఆగస్ట్ 9 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమారు ఆరోపించారు. కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూటీ చేశారని ఆరోపణలు చేశారు. శుక్రవారం నాడు ఏన్కూర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సీతారామతో లక్షా 35 వేల ఎకరాలు వైరా, లంకా సాగర్ ప్రాజెక్ట్‌లు మైనర్ ఇరిగేషన్‌లో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉన్నా అధిగమిస్తామని

..మిగతా 2లో

తెలంగాణ.. ఇకపై ఫ్యూచర్ స్టేట్

మొదటి పేజీ తరువాయి...

లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన...తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అందరూ త్వరగా గుర్తుంచుకునేలా ట్యాగ్‌లైన్ సూచించారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..ది ఫ్యూచర్ స్టేట్ గా పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నాల్గో నగరంలో నిర్మిస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో లాంటి ప్రాజెక్ట్‌లతో తెలంగాణ రాష్ట్రం భవిష్యత్ పూర్తిగా మారనుందన్న ఆయన...అందుకే దీన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా నామకరణం చేశామన్నారు. మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్‌ను మరింత విస్తరిస్తున్నామని...కొత్తగా మరో మహానగరమే నిర్మిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి....పెట్టుబడులు పెట్టేందుకు తరలిరావాని కోరారు. అమెరికాలో ఏ నగరానికి ఆనగరం ప్రత్యేకమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ప్రతి రాష్ట్రానికి దాని గుర్తింపు తెలియజేసేలా ఓ సరికొత్త ట్యాగ్‌లైన్ ఉండడాన్ని సీఎం రేవంత్ గమనించారు. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ నినాదం కాగా... టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని తెలుసుకున్నారు. అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే ట్యాగ్‌లైన్ ఉండడాన్ని గమనించారు. ఇదంతా ఎందుకు అని అక్కడి వారిని సంప్రదించగా....ఇదే తమ బ్రాండ్ నినాదమని చెప్పారు. ప్రజలకు బాగా గుర్తుండిపోవాలన్నా...నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్‌లైన్స్ పెట్టుకుంటారని తెలిసింది. అక్కడి ప్రజలకు ఎక్కువ ఆ రాష్ట్రం పేరు కన్నా...ట్యాగ్‌లైన్లే గుర్తుంటాయని చెప్పారు. దీంతో

అప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ...ది ఫ్యూచర్ స్టేట్ అంటూ నామకరణం చేశారు.ఇకపై రాష్ట్రాన్ని అందరూ ఇలాగే పిలవాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్టేట్‌లో పెట్టుబడులు పెడితే మీ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రానున్నది అంతా ఏఐ టెక్నాలజీ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఆ తరహా పరిశ్రమలను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ స్వర్గధామమని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ వచ్చి అక్కడి పరిస్థితులను చూసి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందన్నారు.

సుంకిశాలకు పూర్తి బాధ్యత కేటీఆర్‌దే

మొదటి పేజీ తరువాయి...

వ్యవహరించిన కేటీఆర్ సుంకిశాల దగ్గర పనులు మొదలుపెట్టారని చెప్పారు. కాళేశ్వరం కేసీఆర్, సుంకిశాల విషయంలో కేటీఆర్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2021లో సుంకిశాల దగ్గర కెటిఆర్ శంకుస్థాపన చేశారని కాంగ్రెస్ ఎంపీ మల్లురవి తెలిపారు. మేఘ ఇంజినీరింగ్ వర్క్స్ కి నిర్మాణ పనులు దక్కాయని చెప్పారు. దీనికి కర్త,కర్మ, క్రియా మొత్తం కేటీఆరే బాధ్యత అని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీ వేదికగా మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ... 2021లో పనులు మొదలుపెట్టి, 2023 కి పనులు పూర్తి చేశారని.. కొంతమేర శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు, పనులు, నిర్మాణ వ్యయం పెంపువంటి అంశాలు అన్ని జరిగాయని గుర్తుచేశారు. రూ.1400 కోట్లతో మొదలుపెట్టి రూ. 2వేల కోట్లకు పెంచింది కేసీఆర్ ప్రభుత్వమేనని తేల్చిచెప్పారు. కేటీఆర్ మాటలు రాజకీయాల్లో విలువ లేకుండా చేస్తున్నాయని అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ కోసం పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు విదేశాలకు వెళ్లలేదని ప్రశ్నించారు. కేటీఆర్ మీద నమ్మకం లేకే దావోస్ నుంచి పెట్టుబడులు రాలేదని విమర్శించారు. కేసీఆర్ వెళ్లలేదు కాబట్టే పెట్టుబడిదారులకు నమ్మకం కలగలేదని తేల్చిచెప్పారు. పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకే సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి, అధికారులు అందరూ అమెరికా వెళ్లారని స్పష్టం చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులు అవాకులు చెవాకులు మాట్లాడటం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, రేవంత్ రెడ్డి సీఎం కాకముందు నుంచే అమెరికాలో ఉన్నారని.. చాలా ప్రాజెక్టుల్లో భాగం అయ్యారని గుర్తుచేశారు.నిర్ణీత సమయంలో ప్రాజెక్టులు ప్రారంభం కాకపోతే అప్పుడు అడగాలి, కానీ బీఆర్ఎస్ నేతలు వ్యక్తిగతంగా అప్రదిష్టపలు చేయాలని చూస్తున్నారని ఏకిపారేశారు. తెలంగాణ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యం తో బీఆర్ఎస్ వ్యవహరించడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీతో కుమ్మక్కై గులాబీ పార్టీ ఓట్లను బీజేపీకి ఓటు వేయించారని ఆరోపించారు. 8 మంది బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల డిపాజిట్లు పోయాయని గుర్తుచేశారు. కేసీఆర్ పార్టీకి నష్టం వచ్చిన కమలం పార్టీని బతికించేలా పనిచేయలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకే బీజేపీతో కలిసి పనిచేశారని విమర్శించారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పార్టీగా గులాబీ నేతలు వ్యవహరించడం లేదని, తిట్టడం, బద్నాం చేయడంతోనే కేసీఆర్ పార్టీ నేతలు సరిపెట్టుకుంటున్నారని మండిపడ్డారు. సుంకాశీలలో జరిగిన నష్టాన్ని ఆ కాంట్రాక్టర్‌తోనే భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పైసా కూడా వృథా ఖర్చు చేయరాదని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.

ఆగష్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీరీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూల్కె 15 న జీవో ఇచ్చామని.. 18 జూల్కెన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూల్కె మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. ÷రీఫ్ష్ట బ్జడెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాప్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడిరచారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్సన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండిరచేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్‌పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని... ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

మనీష్ సిసోడియాకు భారీ ఊరట

మొదటి పేజీ తరువాయి...

హాజరుకావాలని సిసోడియాను సుప్రీం ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా సుప్రీం విచారించింది. విచారణ పూర్తయిన అనంతరం కొద్ది రోజుల క్రితం తీర్పును రిజర్వ్ చేసి నేడు వెలువరించింది. ఈ క్రమంలోనే 17 నెలల తర్వాత మనీష్ సిసోడియా బయటకు రానున్నారు. కొద్ది రోజుల క్రితం ఢల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు ఢల్లీ మద్యం విధానం కేసులో బెయిల్ లభించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సైతం బెయిల్ మంజూరు కావడంతో ఆప్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియాకు బెయిల్ సుప్రీం బెయిల్ ఇచ్చింది. ఏ నిందితుడిని కాలపరిమితి లేకుండా జ్కెలులో ఉంచలేరని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేసు విచారణలో పురోగతి లేకపోతే... ఒక పరిమితి దాటిన తర్వాత జ్కెలులో ఉంచలేరని పేర్కొంది. అలా కాదు అని... జ్కెలులో ఉంచాలి అనుకుంటే ఆ వ్యక్తి హక్కులు హరించడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడిరది. బెయిల్‌కి అప్లికేషన్ పెట్టుకోవడం, బెయిల్ పొందడం వారి హక్కు అని ధర్మాసనం పేర్కొంది. సిసోదియాకు బెయిల్ ఇవ్వొద్దు అని దర్యాప్తు సంస్థలు చేసిన వాదనలు అన్నింటినీ ధర్మాసనం తోసిపుచ్చింది. విచారణ ఆలస్యం కావడానికి సిసోడియా కూడా కారణమన్న ట్రయల్ కోర్టు ఆదేశాలను సైతం పక్కనబెట్టింది. ఈ విషయంలో ఢల్లీ హైకోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలను కూడా సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ అనేది నియమమని.. జ్కెలు మినహాయింపు అని ట్రయల్ కోర్టులు, హైకోర్టులు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ట్రయల్ వేగంగా జరిగేందుకు సిసోడియా సహరించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సిసోడియా బెయిల్‌ను ఈడీ, సీబీఐ వ్యతిరేకించాయి. సిసోడియా విచారణకు సహకరించడం లేదని, జాప్యం చేస్తున్నారని, అనవసరపు పత్రాలను తనిఖీ చేయాలని కోరుతున్నారని సుప్రీంకోర్టుకు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. సిసోడియాకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టును దర్యాప్తు సంస్థలు కోరాయి. గతేడాది అక్టోబర్ నుంచి తనపై ఉన్న కేసుల్లో ఎలాంటి పురోగతి లేదని కాబట్టి తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును సిసోడియా కోరారు. మొత్తానికి ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది.

సుంకిశాల ప్రాజెక్టుపై అసత్య ప్రచారం

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. నల్గొండ రైతులు సాగునీటి అవసరాలు తీరకుండా హైదరాబాద్ నగరానికి సుంకిశాల నీళ్లను ఎట్లా తీసుకువెళ్తారని ఆందోళన చేశారన్నారు. రైతులను ఒప్పించి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 90 మిలియన్ గ్యాలన్ల నీళ్లను సుంకిశాల నుంచి నీళ్లను హైదరాబాద్ నగరానికి ఇచ్చారని గుర్తుచేశారు. వైఎస్ హయాంలో 108 మిలియన్ గ్యాలన్ల నీటిని హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల కోసం ఇచ్చారన్నారు. కేసీఆర్ వచ్చాక కాళేశ్వరం, సీతారామ లాంటి ప్రాజెక్టులు కట్టి రైతుల్లో సాగునీటికి ఢోకా లేకుండా చేశారని తెలిపారు. కేసీఆర్ సుంకిశాల విషయంలో నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజీ ఉన్నా హైదరాబాద్ నగరానికి త్రాగు నీళ్లను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. తాము సుంకిశాలకు వెళ్లి నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చడానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. సుంకిశాల నుంచి మూడు పైప్ లైన్ల ద్వారా నీళ్లను ఎత్తిపోసి హైదరాబాద్ నగరానికి నీళ్లను తీసుకువచ్చామన్నారు. ఎల్లంపల్లి నుంచి గోదావరి నీళ్లు, సుంకిశాల నుంచి క్రిష్ణా నీళ్లు, మల్లన్న సాగర్ నుంచి నీళ్లను హైదరాబాద్ నగరానికి తేవడమే లక్ష్యంగా కేసీఆర్ పని చేశారని చెప్పుకొచ్చారు. ఢిల్లీలో నీటి కోసం యుద్ధాలను చూస్తున్నామని... కానీ హైదరాబాద్ నగరానికి అలాంటి పరిస్థితి రాలేదన్నారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు కేసీఆర్ హైదరాబాద్ నగరానికి నీళ్లను తేవడంలో కృషి చేశారన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సీతారామను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టినట్లు భట్టి విక్రమార్క గొప్పలు చెప్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం దిగిపోయాక ప్రభుత్వం సుంకిశాలను పట్టించుకోలేదని... అయితే హైదరాబాద్ నగరంలో త్రాగునీటికి ఇబ్బందులు వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వానికి సుంకిశాల గుర్తుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖ పాలన పడకేసిందన్నారు. సుంకిశాల రిటైనింగ్ గోడ కూలిన రోజు ఆగస్టు 2న అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని.. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం స్టేట్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయం వచ్చిందా? లేదా? అనేది స్పష్టం చేయాలని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి రాకపోతే అంతకంటే సిగ్గుచేటు లేదని విమర్శించారు. ప్రభుత్వానికి తెలిసినా వారం రోజులు దాచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హడావిడిగా ప్రభుత్వం గేట్లు అమర్చడం వలన ప్రమాదం జరిగిందన్నారు. కూలీలు షిఫ్ట్స్ మారే సమయంలో రిటైనింగ్ వా ల్ కూలడంతో ప్రమాదం తప్పిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖను తన వద్ద పెట్టుకుని పాలన గాలికి వదిలేశారని వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు మేడిగడ్డలో ప్రమాదం జరిగితే.. ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది కాబట్టి అధికారులు, ఏజెన్సీ వెంటనే స్పందించారని తెలిపారు. సుంకిశాల ప్రమాదం జరిగినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఏ ఏజెన్సీకి అయితే సుంకిశాల ప్రాజెక్టు అప్పగించిందో ఆ ఏజెన్సీని వెంటనే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పటి వరకు తెలియకపోతే పరిపాలన మీద పట్టు ఉన్నట్లా...? అని నిలదీశారు. బిఆర్ఎస్ పార్టీపైన చిల్లర దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంచి జరిగితే వాళ్ళ ఖాతాలో చెడు జరిగితే బీఆర్ఎస్ ఖాతాలో వేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని విమర్శలు గుప్పించారు. ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెడుతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డలో ప్రమాదం జరిగితే వెంటనే ఎన్.డి.ఎస్.ఏ వస్తుంది. మరి సుంకిశాలకు ఎందుకు ఎన్.డి.ఎస్.ఏ రాదా అన్నారు. బీజేపీ,కాంగ్రెస్ ఒక్కటే అని తాము అనకూడదా...? సుంకిశాల ప్రమాదంపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భట్టి విక్రమార్క ఆలోచనా విధానం లోపభూయిష్టంగా ఉందన్నారు. సుంకిశాల ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రభుత్వానికి తెలుసా అని అడిగారు. నిన్న హైదరాబాద్ నగరంలో మర్డర్ జరిగిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయన్నారు. మేడిగడ్డపై ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందని, మేడిగడ్డ వద్ద పంపింగ్‌కు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. అన్నపూర్ణ, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లోకి నీళ్లు వచ్చేది కాళేశ్వరం నుండి కాదా అని అన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు రావద్దని ప్రభుత్వం భావిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి అసమర్థత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సోషల్ మీడియాలో వచ్చాక తమపైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. లక్షా 75 వేల ఎకరాలు సాగులోకి మొదటి విడతలో తీసుకురాబోతున్నామని చెప్పారు. రైతుల రుణమాఫీ చేశామని తెలిపారు. రూ.లక్షా 50 వేల నుంచి 2లక్షల వరకు బ్యాంకులో రుణం ఉన్న అన్నదాతలకు మాఫీ చేస్తామని, రూ.31వేల కోట్లు రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని.. అయినా రైతుల ప్రభుత్వం కాబట్టి రుణమాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణాలు దాటిన రైతులు నగదు చెల్లించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని అన్నారు. మొదటి విడతగా 4లక్షల ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. హెల్త్ కార్డు... తెల్లరేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామని ప్రకటించారు.

ధరణి అనే భూతంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మోక్షం కల్పిస్తామని తెలిపారు. అద్భుతమైన రెవెన్యూ చట్టం తీసుకుని రాబోతున్నామని స్పష్టం చేశారు. 80 వేలు పుస్తకాలు చదివిన దొరవారు సూచనలు చేస్తే పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరి కలను నెరవేరుస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూమి, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

బంగ్లాలో హిందువులపై దాడులపై ఆందోళన

మొదటి పేజీ తరువాయి...

అధికారులు, ల్యాండ్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనుస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి హోదాకు సమానమైన ముఖ్య సలహాదారుగా వ్యవహరిస్తోన్న యూనుస్.. పౌరుల భద్రతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. వారిపై దాడుల్ని ఆపడం ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. అయితే, కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతుండటం భారత్ సహా పలు దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపు ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్9(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది..' అని స్పష్టం చేశారు. ÷రాబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీ వ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ , మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సభలో మాట్లాడారు. హైదరాబాద్‌ను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్కు టెక్నాలజీ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్ తో పాటు టైర్ 2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేయటంతో పాటు తయారీ రంగాన్ని విస్తరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమతుల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఎంచుకున్నారని, ఈ వృద్ధిని సాధించేందుకు అందరూ కలిసిరావాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మెరికాలోని అన్ని ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా.. ఈ అలయెన్స్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివర్లో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయెన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు

ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.

పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఐసీడీఎస్ శేరిలింగం పల్లి ప్రాజెక్టు అధికారిణి జి కవిత
బాలింతలు తప్పనిసరి పౌష్టిక ఆహారం తీసుకోవాలి.
శివరాంపల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు
చిన్నారులకు అన్న ప్రసాదం, అక్షరాభ్యాసం

బుద్వేల్, ఆగస్టు9(ప్రభాత ఉదయం): పౌష్టిక ఆహారంతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు అధికారిణి జి. కవిత సూచించారు. శుక్రవారం మైలార్ దేవ్ పల్లి సెక్షన్ పరిధిలోని శివరాంపల్లి లో తల్లిపాల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రాజెక్టు అధికారిని జి. కవిత మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పౌష్టిక ఆహారం భుజించడం ఎంతో అవసరమ న్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు ప్రభుత్వం నుంచి పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, ఎం ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు తీసుకోవాలని

చిన్నారులకు పౌష్టికాహారం తినిపిస్తున్న అంగన్ వాడి టీచర్లు

పౌష్టికాహారం గురించి తల్లులకు విస్తరిస్తున్న అంగన్ వాడి టీచర్లు, అధికారులు

సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం చిన్నారులకు ఎంతో బలవర్ధకమైందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసాదం చేయించారు. శేరిలింగంపల్లి ప్రాజెక్టు పరిధిలోని శివరాం పల్లి అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తల్లిపాల వారోత్సవాలలో జిల్లా కో ఆర్డినేటర్లు డి. శ్రీనివాస్, ఎం. రూప, మైలార్దేవ్ పల్లి సెక్టర్ సూపర్ వైజర్ ఎస్. పద్మజ, మెడికల్ ఆఫసర్ వందన అంగన్వాడీ టీచర్స్ స్రవంతి, ఎం జ్యోతి, వసంత, ఏ ఎన్ ఎం భాగ్య లక్ష్మి, పి హెచ్ ఎం గౌరీ, ఆశా వర్కర్లు చెన్నమ్మ, అంబికా, స్వాతి, సరిత, సహాయకురాళ్లు సంగీత, సుశీల బాలింతలు పాల్గొన్నారు

తాళం విరగ గొట్టి ఉన్న తలుపులు..

ఇంటి యజమాని బి. రాజేష్

తాళం వేసిన ఇంట్లో చోరీ

40 తులాల బంగారం, రూ.4 లక్షలు పోయినట్లు చెబుతున్న ఇంటి యజమాని రాజేష్

బుద్వేల్, ఆగస్టు9(ప్రభాత ఉదయం) : బంధువు మృతి చెందడంతో ఇంటికి తాళం వేసి వెళ్లి వచ్చేసారికి ఇంట్లో బంగారు వెండి ఆభరణాలతో పాటు విలువైన డాక్యుమెంట్లు నగదును దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ నలంద నగర్ కాలనీలో రాజేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు రాజేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. రాజేష్ బామ్మర్ది అనారోగ్య కారణంగా మృతి చెందడంతో ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి అత్తగారింటికి వెళ్ళాడు. అక్కడే అతడి భార్య అస్వస్థత గురి కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. రాజేష్ శుక్రవారం ఉదయం 11 గంటలకు నలంద నగర్ లోని తన ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి . లోపలికి వెళ్లి చూడగా అల్మారా లో భద్రపరిచిన 40 తులాల బంగారు ఆభరణాలు వెండి ఆభరణాలు విలువైన డాక్యుమెంట్లు, రూ.4 లక్షల కనిపించలేదు. రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం ను రప్పించి ఆధారాలు సేకరించారు . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శివరాంపల్లి లో అంబాయమ్మ కు పూజలు చేస్తున్న భక్తులు.

శివరాంపల్లిలో భక్తీ శ్రద్ధలతో అంబాయమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవం

పూజలో పాల్గొన్న మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్

బుద్వేల్, ఆగస్టు9(ప్రభాత ఉదయం): శివ రాంపల్లి లోని శ్రీ అంబాయమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం కన్నుల పండుగగా జరిగాయి. తెల్లవారుజామున అంబాయమ్మ తల్లి కి అభిషేకము వేద పండితుల మంత్రోచ్ఛారణలతో నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో గణపతి హెూమం నిర్వహించారు. ఈ హెూమంలో స్థానిక వాసులైన పిట్టల లక్ష్మణ్ దంపతులు, రాజేంద్రనగర్ రిపోర్టర్ రవికుమార్ దంపతులు, శివముదిరాజ్ దంపతులు , వాసు గౌడ్ దంపతులు పాల్గొన్నారు. మొదటి వార్షికోత్సవ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా మణికొండ మున్సిపల్ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, కోఆప్షన్ సభ్యులు తాజ్ , కౌన్సిలర్ లక్ష్మీనారాయణ తో పాటు కుక్కల శ్రీనివాస్ , పిట్టల వినయ్ లు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి ప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గణపతి హెూమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న భక్తులు

బట్టల దుకాణంలో మంటలు

కాలి బుడిదైన బట్టలు

ఎం ఎం పహాడిలో బట్టల దుకాణంలో అగ్ని ప్రమాదం

బుద్వేల్, ఆగస్టు9(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎం పడి లో అర్ధరాత్రి ఒక్క సారి మంటలు ఎగిసి పడి సయ్యద్ రహిమాన్ గార్మెంట్స్ బట్టల దుకాణంలో విద్యుత్ త్ షాక్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు చూసి వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు . సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.లక్షల రూపాయలు విలువైన బట్టలతోపాటు డబ్బులు కూడా పూర్తిగా దహనమైపోయాయని దుకాణం యజమాని హుస్సేన్ ఖాన్ తెలిపారు.

యూ ట్యూబర్ ముబీన్ మీర్జాపై దాడి చేసిన సయ్యద్ సోహెల్ అరెస్ట్, రిమాండ్

బుద్వేల్, ఆగస్టు 9 (ప్రభాత ఉదయం): యూ ట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్ ముబీన్ మీర్జాపై దాడి చేసిన సయ్యద్ సోహెల్ ను మైలర్ దేవ్ పల్లి పోలీసులు అరెస్టు చేశారు... మైలార్ దేవ్ పల్లి పల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ మాట్లాడుతూ, ఈనెల ఏడవ తేదీన వట్టేపల్లి మహమూద హెూటల్ వద్ద తన స్నేహితులు అబ్దుల్ సమీర్, మహమ్మద్ యూసుఫ్ లతో కూర్చుని మాట్లాడుతున్న జర్నలిస్ట్ మొబీన్ పై సోహెల్ పదునైన ఆయుధంతో దాడి చేసి పరారవడం జరిగిందన్నారు. బాధితుడు ముబిన్ మీర్జా ఫిర్యాదు మేరకు నిందితుడు సోహెల్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి అనంతరం రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. జర్నలిస్ట్ ముబిన్ కు రౌడీ షీటర్ సోహెల్ కు పరిచయాలు ఉన్నాయని రౌడీ షీటర్ సోహెల్ గంజాయి మత్తు పదార్థాలకు బానిస అవడంతో తన ప్రవర్తన మార్చుకోవాలని ముబిన్ చెప్పడంతోనే రౌడీ షీటర్ సోహెల్ ఈ దాడికి పాల్పడినట్లుగా పోలీసులు గుర్తించారు...

ఎఱ్ఱబోడలో వీధి కుక్కల బెడద

వీధి కుక్క కాటుకు గురైన ఎఱ్ఱబోడకు చెందిన శ్యామ్

బుద్వేల్, ఆగస్టు9(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ ను ఆనుకొని ఉన్న ఎర్రబోడలో వీధి కుక్కలు ఎక్కువైనాయి. దారిన పోయే వారిని కరుస్తున్నాయి. వాహనాలను తిరగనియ్యడం లేదు. శుక్రవారం ఉదయం ఎర్ర బోడకు చెందిన శ్యామ్ అనే వ్యక్తి నడుచుకుంటూ వెళ్తున్నాడు. వీధి కుక్క వెంబడిపడి ఆయనను కరిచింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీధి కుక్కల కారణంగా చిన్నారులతో పాటు పెద్దలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారన్నారు. తనను ఎప్పటి వరకు మూడుసార్లు వీధి కుక్కలు కరిచాయని తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు స్పందించి వీధి కుక్కలను పట్టుకెళ్లాలని కోరారు.

పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే పై రెండు కార్లు ఢీ కొట్టుకోవడం తో వాటిని తొలగిస్తున్న ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు

ప్రమాదంలో గాయపడిన డ్రైవర్లు

పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వేపై రెండు కార్లు ఢీ, స్తంభించిన ట్రాఫిక్

బుద్వేల్, ఆగస్టు9(ప్రభాత ఉదయం) : ఆరాంఘర్ నుంచి మెహిదీపట్నం వైపు పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే పై వెళ్తున్న రెండు కార్లు పిల్లర్ నెంబర్ 235 వద్ద ఒకదానికొకటి ఢీకొన్నాయి . ఈ ప్రమాదంలో రెండు కార్లు నడుపుతున్న డ్రైవర్లు మహమ్మద్ ఖాదర్ , షేక్ ఇబ్రహీం లకు స్వల్ప గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంతో పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే పై ట్రాఫిక్ స్తంభించిపోయింది. సమాచారం తెలుసుకున్న రాజేంద్రనగర్ ఎస్సై భానుమతి, ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన కార్ల ను క్రేన్ సహాయంతో కిందికి తీశారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు . అయితే ఈ కారు డ్రైవర్ లు ఇద్దరు రాజీ పడ్డట్టు సమాచారం.

ఓ వృద్ధురాలు అదృశ్యం

అదృశ్యమైన బాల మణి

బుద్వేల్, ఆగస్టు9(ప్రభాత ఉదయం) : కొడుకు దగ్గర ఉంటున్న ఓ తల్లి కనిపించకుండా పోయింది. ఈ సంఘటన ఈనెల 7వ తేదీన మైలార్ దేవ్ పల్లి డివిజన్ సాయిబాబా నగర్ బస్తీలో జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సాయిబాబా నగర్ కు చెందిన నర్సింహ, బాలమణిలకు నలుగురు కుమారులు ఉన్నారు. 9 సంవత్సరాల క్రితం తండ్రి నరసింహ మరణించడంతో తల్లి బాలమణి నలుగురు కుమారుల వద్ద ఉంటుంది. ఆరు నెలలు ఒక కుమారుడు చూసుకుంటే మరో ఆరు నెలలు ఇంకొక కుమారుడు చూసుకుంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో సాయిబాబా నగర్ లో నివాసం ఉంటున్న కె. బాల్ రాజ్ అనే కుమారుని ఇంట్లో బాలమణి ప్రస్తుతం ఉంటుంది. ఇంట్లో నాలుగు రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. ఆ గొడవలను చూసి మనస్థాపానికి గురైన తల్లి బాలమణి ఈ నెల 7వ తేదీన ఉదయం ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది. ఆమె కోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో మైలార్ దేవుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు . కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా శివరాంపల్లి అంబాయమ్మ దేవాలయం

మొదటి వార్షికోత్సవం

రాజేంద్రనగర్, ఆగస్ట్ 9(ప్రభాత ఉదయం) శివరాంపల్లి లోని అంబాయమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవం వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. శుక్రవారం తెల్లవారుజామున అంబాయమ్మ అభిషేకము వేద పండితులు నడుమ నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో గణపతి హెూమం నిర్వహించారు. ఈ హెూమంలో స్థానిక వాసులైన పిట్టల లక్ష్మణ్ , రాజేంద్రనగర్ రిపోర్టర్ రవికుమార్ , శివముదిరాజ్ ,వాసు గౌడ్ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి వార్షికోత్సవ ఉత్సవానికి మణికొండ మున్సిపల్ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు తాజ్ భాయ్ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కుక్కల శ్రీనివాస్ పిట్టల వినయ్,విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు ఇరువురిని ఘనంగా సత్కరించి ప్రసాదాలను అందజేశారు.అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్థానికులుగా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీలో ఎంపీ డీకే అరుణ

హర్షం వ్యక్తం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్ట్ 9(ప్రభాత ఉదయం) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో భారతీయత జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ కి చోటు దక్కడం పట్ల బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అవగాహన, అనుభవం ఉన్న ఎంపీ అరుణ కు కమిటీలో చోటు దక్కటం ఎంతో ఎన్డీఏ ప్రభుత్వం సఫలీకృతంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన అశోక్ లీలాండ్

మైలార్‌దేవ్‌పల్లి పల్లె చెరువు బస్‌స్టాప్‌లో రోడ్డు ప్రమాదం

ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన కూరగాయల లోడ్ తో ఉన్న అశోక్ లీలాండ్

బుద్వేల్, ఆగస్టు9(ప్రభాత ఉదయం): మైలార్ దేవ్ పల్లి పల్లె చెరువు బస్ స్టాప్ లో నిలబడి ఉన్న ఆర్టీసీ బస్సు ఏపీ 11జెడ్ 7368 ను వెనకాల నుంచి వేగంగా వచ్చిన కూరగాయల లోడ్ తో ఉన్న అశోక్ లీలాండ్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లీలాండ్ క్లీనర్ వెంకన్నకు గాయాలయ్యాయి. గుడిమల్కాపూర్ నుంచి కూరగాయలను తీసుకొని నల్గొండకు వెళ్తున్న అశోక్ లీలాండ్ ను లింగయ్య నడిపిస్తున్నాడు . ఉదయం వేళలో బస్సు నిలిపి ఉండడాన్ని గమనించని లింగయ్య వెనుకాల నుంచి బలంగా ఢీకొట్టాడు.

మైలార్‌దేవ్‌పల్లి శివాజీ చౌక్ చౌరస్తా లో
గుంతలు పడ్డ రోడ్డును బాగు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

మైలార్‌దేవ్‌పల్లి శివాజీ చౌక్ వద్ద ట్రాఫిక్ పోలీసుల సేవలు

రోడ్డును బాగు చేస్తున్న పోలీసులు

బుద్వేల్, ఆగస్టు9(ప్రభాత ఉదయం) : ట్రాఫిక్ పోలీసులు అంటే చలాన్లు వేసే వారే అని వాహనదారులకు, ప్రజలకు తెలుసు . అయితే రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు మేము చలాన్లు వేయడమే కాదు..... ప్రజలకు సేవ కూడా చేస్తామంటూ నిరూపిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం దుర్గా నగర్ చౌరస్తాలో గుంతలు పడ్డ రోడ్డును సిమెంట్ తో పూడ్చి బాగు చేసిన పోలీసులు శుక్రవారం మైలార్ దేవ్ పల్లి శివాజీ చౌక్ ముందు ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను రెడిమిక్స్ వాహనం నుంచి కొద్దిగా సిమెంట్ తీసుకుని రోడ్డును బాగు చేశారు. ట్రాఫిక్ పోలీసుల సేవా కార్యక్రమాలను చూసిన స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులను పొగడ్తలతో ముంచేత్తారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9(ప్రభాత ఉదయం)నాడు దేశ స్వాతంత్రం కోసం పిలుపునిచ్చిన మహోన్నత ఉద్యమం క్విట్ ఇండియా స్ఫూర్తితో నేడు దేశాన్ని స్వదేశీ కార్పొరేట్ శక్తుల నుండి కాపాడుకుందామని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, వివి నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ మేరకు గద్వాల సిఐటియు కార్యాలయంలో బడ్జెట్ కేటాయింపుల్లో కోతలను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు దేశ స్వాతంత్రం కోసం సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలు క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేశారని నేడు అదే స్ఫూర్తితో దేశాన్ని కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ శక్తుల హస్తాల నుండి విడిపించడానికి కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు. బడ్జెట్ కేటాయింపులలో వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చారని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చర్యలు వేగంగా చేస్తున్నారని విమర్శించారు. స్వయం ఉత్పత్తి ఆధారిత వ్యవస్థను కాకుండా దిగుమతి ఆధార వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ పారిశ్రామిక రంగాలతో పాటు గ్రామీణ ఉపాధి హామీకి బడ్జెట్లో కోతలు విదించారని దీనివల్ల ఉపాధి అవకాశాలు సన్నగిల్లి ఆదాయ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో సామాన్యులను పేదలను ఆకాశానికి ఎత్తారని కానీ కార్పొరేట్ వ్యక్తులకు మాత్రం పన్నులలో రాయితీలు కల్పించే ఆ భారాన్ని పేదలపై నెట్టి వేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉండే

సంఘటితంగా పోరాడినప్పుడే దేశానికి కాపాడుకోగలమని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ, రాజోలి మండల కార్యదర్శి లక్ష్మన్న,ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సీతారాం, రైతు సంఘం నాయకుడు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ నూతన ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న కృష్ణంరాజు

ఊట్కూర్ ,ఆగస్టు9(ప్రభాత ఉదయం)ఊట్కూర్ ఎస్సైగా ఎస్ కృష్ణంరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణంరాజు ఇంతకుముందు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల డిటిసి ట్రైనింగ్ సెంటర్లో విధులు నిర్వర్తించి బదిలీపై ఊట్కూర్ కు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి ఊట్కూర్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలని, ప్రజాల ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.

పోరాటాల ద్వారానే గిరిజన హక్కులు కాపాడుకుందాం

తెలంగాణ గిరిజన సమాఖ్యరంగారెడ్డి జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్

ఎల్ బి నగర్,ఆగస్టు9(ప్రభాత ఉదయం)దేశవ్యాప్తంగా గిరిజన వీరులు చేసిన పోరాటాలని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్ ఏ డాంగే భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ (ప్రచండ) మాట్లాడుతూ... దేశంలో అనేక రాష్ట్రాల్లో గిరిజన ఉద్యమాలు జరిగాయని ఆంధ్రప్రదేశ్ లో అల్లూరి సీతారామరాజు ఆధ్వర్యంలో గిరిజనులు తిరుగుబాటు చేశారన్నారు. తెలంగాణలో కొమరం భీమ్ ఆధ్వర్యంలో జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో తిరుగుబాటు చేశారని బిర్సా ముండా నాయకత్వంలో మహారాష్ట్రలో తిరుగుబాటు చేశారని కనుహు , సిద్దు ఆధ్వర్యంలో సంతాల్ గిరిజన తెగ వారు వీరోచిత పోరాటం చేశారని, చారిత్రక నేపథ్యంలో ఏకలవ్యుడు, సంత్ సేవాలాల్ మహారాజ్, పృధ్వీరాజ్ చౌహాన్ లాంటి అనేకమంది మహనీయులు చేసిన ఉద్యమాలు జరిగిన తిరుగుబాట్లు గిరిజనులు స్ఫూర్తిగా తీసుకొని మరింత చైతన్యం పొంది ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని మహనీయులను కొనియాడుతూ గిరిజన సంస్కృతి, గిరిజన హక్కులు పరిరక్షణ, గిరిజన చట్టాలు, గిరిజన అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కట్టుబడి ఉండే విధంగా పాలకవర్గాలపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా ముందుకు సాగాలని గిరిజనుల పోరాటాల ద్వారా మాత్రమే హక్కులు సాధించుకుంటామని అన్నారు... గిరిజన హక్కులు కాపాడాలని గిరిజన అభివృద్ధికి పాటుపడాలని 90 దేశాలు 1994లో ఐక్యరాజ్యసమితిలో చేసిన తీర్మానానికి సంతకాలు చేశాయని భారతదేశం కూడా సంతకం చేసిందని నాటినుండి నేటి వరకు ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు... గిరిజన తండాలు, గూడెంలలో ప్రజలను చైతన్య పరుస్తూ నిర్మాణాత్మకంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి భిక్షు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ లోక్య నాయక్, లావుడియా శంకర్ నాయక్, జిల్లా నాయకులు పాండు నాయక్, సరి లాల్ నాయక్, కవిత భాయి, సునీత భాయి, పద్మబాయి , యాదమ్మ, పరశురాం, శీను నాయక్, శివ నాయక్, తిరుపతి నాయక్, రాజు నాయక్, రవి నాయక్, జంగయ్య, గణేష్ నాయక్, విజయ్ నాయక్, సూర్య నాయక్, లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఏజీపీగా గద్వాల వాసి మలిచేటి ఆనంద్ రెడ్డి

గద్వాల ,ఆగస్టు9(ప్రభాత ఉదయం) తెలంగాణ హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా జోగులాంబ గద్వాల జిల్లా వాసి మలిచేటి ఆనంద్ రెడ్డిని నియమిస్తు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ధరూర్ మండలం కాపులకుంట గ్రామానికి చెందిన మలిచేటి ఆనంద్ రెడ్డి ఈ మేరకు శుక్రవారం ఆయన హైకోర్టులో బాధ్యతలు స్వీకరించారు ఇంటర్మీడియట్ వరకు గద్వాల్ లో, ఎల్ఎల్బీ రాయలసీమ యూనివర్శిటిలో, ఎల్ఎల్ఎం అమెరికాలో చదివారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మలిచేటి రాజీవ్ రెడ్డి సోదరుడు ఆనంద్ రెడ్డి. ఈ సందర్భంగా ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన విధులను ఎలాంటి పక్షపాతం, తారతమ్యం లేకుండా నిర్వర్తిస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన న్యాయ అధికారులు, ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా నడిగడ్డ వాసి ఆనంద్ రెడ్డికి హైకోర్టు ఏజీపీగా నియమితులవడం పట్ల ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

కూకట్‌పల్లి, ఆగస్టు 9 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వద్ద నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో డీసీ శ్రీ కృష్ణయ్య, డీసీ మోహన్ రెడ్డి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఏఎంఓహెచ్ మమతతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి, చెరువు లో దోమల లార్వా నిర్మూలనకై ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్ ను వేసి, దోమల నివారణ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, ఆగస్టు 5 వ తేదీ నుండి 9 వరకు 5 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, మొదటి రోజు వ్యర్థాల తొలగింపు రెండవ రోజు దోమల నివారణ, మూడవ రోజు చెరువుల సంరక్షణ, నాల్గవ రోజు నాలల క్లినింగ్, ఐదవ రోజు వన మహోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కాలనీ లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, దోమల నిర్వహణకు చర్యలు తీసుంటామని, చెరువులను సంరక్షణ కార్యక్రమలు, నాలల క్లినింగ్, వన మహోత్సవం వంటి కార్యక్రమాలు చేపట్టారు. కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు,సామాజిక వేత్తలు అందరి సమిష్టి కృషి తో బస్తీలు, కాలనీ లు ఆదర్శవంతమైన, సుందరవనంగా తీర్చిదిద్దడానికి ఎంతో ఉపయోగపడుతుంది అని, అందరి సమిష్టి కృషి తో, అందరి భాగస్వామ్యం తో మన ప్రాంతలను అభివృద్ధి పరుచుకోవాలని , అదేవిధంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని , నీటి నిల్వ డ్రమ్ములు మరియు కూలర్ లో వారంలో ఒకసారి పూర్తిగా నీళ్లు తీసేసి శుభ్రం చేసుకొని వాడుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులు మరియు దోమల నివారణకు సాధ్యమవుతుంది అని అదేవిధంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు తదితర సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఇప్పటి నుంచే ప్రజలు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని. వర్షా కాలంలో ఎలాంటి రోగాలు రాకూడదంటే ఇప్పటి నుండే మనం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని అందుకు ప్రతి ఒక్కరూ తమ సొంత గృహాలు, తమ పరిసరాల పారిశుద్ధ్యం, పరిశుభ్రత పైన దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనే అవకాశం ఉందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని,అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి–వాటిని కాపాడాలని, కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని , మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. .అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జానకి రామరాజు, యుబిడి డైరెక్టర్ శ్రీనివాసరావు, మేనేజర్ రఘువీర్ రెడ్డి, ఎస్ఆర్పీ సత్యనారాయణ, ఎంటమాలజీ సూపర్ వైజర్ నర్సింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ అమ్మిశెట్టి అర్వింద్ బాబు కు పుష్ప గుచ్చం అందచేసి అభినందనలు తెలుపుతున్న సాగర్ హిల్స్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలి

బుద్వేల్, ఆగస్టు9(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించిన అమ్మిశెట్టి అర్వింద్ బాబును శుక్రవారం సాగర్ హిల్స్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ హిదాయతుల్లా షఫీ, ప్రధాన కార్యదర్శి సర్ఫరాజ్ సిద్దిఖీ ల ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలను అందించాలని కోరారు. సబ్ రిజిస్ట్రార్ ను కలిసిన వారిలో అసోసియేషన్ కోశాధికారి మహమ్మద్ ముస్తఫా అలీ, ఉపాధ్యక్షుడు సుజాత్ పటేల్, సభ్యులు సుధాకర్ , ఎంఏ వాజీద్ తదితరులు ఉన్నారు.

గుడిమల్కాపూర్ సంగీత, నృత్య కళాశాలలో ఆలరించిన సంగీత విభవరి

మెహదీపట్నం, ఆగస్టు9(ప్రభాత ఉదయం) గుడి మల్కాపూర్ లో అన్నమాచార్య సంగీత, నృత్య కళాశాలలో పండిట్ విష్ణు నారాయణ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కళాశాల తబల అధ్యాపకులు కిషన్ శిష్యులు తబల విన్యాసం, అనంతరం హిందుస్తానీ గాత్రం అధ్యాపకులు చింతామణి శిష్య బృందం గాత్రం,సీనియర్ సితార్ విద్వాంసులు ఆకుల శ్రీనివాస్ గౌడ్ సితార్ విద్య కచేరి సంగీత విద్యార్థులను శ్రోతలను ఆలరింప చేశాయి. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కళాకారులను అభినందించారు.

మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత స్వీకరించాలి

మొయినాబాద్ ఆగస్టు 09 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామం లో గల ఎల్లమ్మ దేవాల ఆవరణలో నిర్వహించిన వంటి స్వచ్ఛదనం పచ్చదనం వనమహోత్సవ కార్యక్రమంలో విలేజ్ సెక్రెటరీ స్వప్న మాజీ సర్పంచ్ సద్గుణ చారి , మాజీ ఎంపీటీసీ, సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి అర్జున్, యువ నాయకుడు జీనుకుంట జనార్దన్,గ్రామస్తులు అందరూ కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు మొక్కలు నాటి అనంతరం, వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్నారు.నాటిన మొక్కలను వృక్షంలా నీరు పోసి పెంచాలన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యతేనని అన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ గ్రామస్తులు ,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్/శంషాబాద్/గండిపేట్, ఆగస్ట్ 9(ప్రభాత ఉదయం) కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమత్ ల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండు గంటల వరకు గంగోత్రి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గంగోత్రి విద్యుత్ ఫీడర్ లైన్, గణేష్ నగర్, అమ్మ గార్డెన్, పయనీర్ పాఠశాల, బాబా టెంట్ హౌస్, కాటేదాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పారిశ్రామిక వాడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో...

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గోల్డెన్ సిటీ, డైమండ్ సిటీ, బెస్ట్ ప్రైస్ ,కాన్దారి హిల్స్ శ్రీదేవి కాలనీ, పహాడీ విద్యుత్తు ఫీడర్ పరిధిలో 11 నుండి 11:30 వరకు సులేమాన్ నగర్, చింతల్ మెట్ ,పహాడి, ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు సులేమాన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సులేమాన్ నగర్, కాజా హోటల్, డైమండ్ సిటీ ప్రాంతాలు, బాసిత్ బాబా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు బాసిత్ బాబా నగర్, అక్బర్ హిల్స్, చింతల్ మెట్ ప్రాంతాలు, మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు చింతల్ మెట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వాదే ఇ సులేమాన్ నగర్, అక్బర్ హి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ హరినాథ చారి తెలిపారు.

శంషాబాద్ లో...

శంషాబాద్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు కూడా విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన నర్కూడ, సుల్తాన్ పల్లి, కె బి దొడ్డి, అమ్మపల్లి, కాచారం, వర్ధమాన్ కాలేజ్, చౌదరిగుడ, నానాజీపూర్, కవ్వ గూడ, రాల్లగూడ మజీద్, మల్కారం, బోటి గూడ, రామంజపూర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ బాషా తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో...

గగన్ పహాడ్ విద్యుత్తు సబ్స్టేషన్ పరిధిలో మీనాక్షి విద్యుత్ ఫీడర్ పరిధి లో గల ప్రాంతాలైన శాతం రాయి, మీనాక్షి పేపర్ మిల్, సతం రాయి ధర్మ కాంట, శాతం రాయి పారిశ్రామికవాడ ప్రాంతాలలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు, శాతం రాయి విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఘన ప్రాంతాలైన బి ఈ లిమిటెడ్ కంపెనీ, పాశంబండ, సచిర్ ఇండియా, ఆర్ జి కె, మంజీరా కండక్టర్, విఎన్ఆర్ వెంచ ర్ ప్రాంతాలలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.

ఇబ్రహీం బాగ్ లో...

నార్సింగి విద్యుత్తు సెక్షన్ పరిధిలోని ఓల్డ్ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కులి కుతుబ్షా కాలనీ, కేవిన్ఆర్ హిల్స్, స్కైలా, డైమండ్ హిల్స్, పెంటయ్య నగర్ ,వినాయక్ నగర్, ఉదయం 11 గంటల నుండి మూడు గంటల వరకు నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయి చంద్ర కాలనీ, గ్రీన్ స్పేస్, ఏజీఎల్ బెల్ట్, న్యూ అల్కాపురి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు అల్కాపూర్ రోడ్డు నెంబర్ 13 నుండి 25 వరకు బీరప్ప గుడి నుండి నార్సింగి మార్కెట్ వరకు, ఫ్రెండ్స్ కాలనీ విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఉదయం 10:00 నుండి 11:30 వరకు ఫ్రెండ్స్ కాలనీ,ఫోకల్ వాడ, తనిశా నగర్, కూడా కాలనీ, సెక్రటేరియట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 1:00 వరకు సెక్రెటరీ యేట్ కాలనీ, ఆదిత్య ఫోర్ట్ విల్లా స్, చింత చెట్టు, తులధిరం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు అల్కాపూర్ రోడ్డు నెంబర్ 22 నుండి 30 వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

మైలార్ దేవుపల్లిలో...

మైలర్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు ఎండిపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మొగల్స్ కాలనీ, ఎండి పల్లి , ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ, టాటా నగర్, బృందావన్ కాలనీ విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు టాటా నగర్, బృందావన్ కాలనీ కొంత భాగం, ప్రగతి కాలనీ కొంత భాగం, బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వినాయక నగర్, అయేషా కాలనీ, అలీ నగర్, ఆహమ్మద్ నగర్, కింగ్స్ ఎవెన్యూ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

నార్సింగి సెక్షన్ లో... నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇబ్రహీంబాద్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వాసవి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు వైయస్సార్ కాలనీ, భాషా కాలనీ, అలిజాపూర్, వెంకటేశ్వర కాలనీ పరిసర ప్రాంతాలు, మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన నార్సింగి, సజ్జన్ సింగ్ లేఅవుట్, క్యూబా మజీద్, నార్సింగ్ హైట్స్, వివేకానంద నగర్, రాందేవ్ గూడా, నేక్నాపూర్, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవివి కాలనీ, వన్ మోర్ నగర్, పైనీరు ఎస్టేట్ పరిసర ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు, అపర్ణ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు ప్రైవేట్ విల్లాస్, గోల్డ్ ఫిష్, నియో పోలీస్, మూవీ టవర్, బాలాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు మంచిరేవుల, బాలాజీ నగర్, గ్రీన్ ల్యాండ్స్, ఈ ఐపిఎల్ అపిల, మగధ విలేజ్, కోకాపేట్, లోటస్ హెరిజే, పైప్ లైన్ రోడ్డు, అక్షయపాత్ర, వెరిటెక్స్ పనాచే, గోల్డెన్ మైల్ రోడ్డు, నార్సింగి మార్కెట్ యాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు నార్సింగి గ్రామం, ఓం కన్వెన్షన్, రాయల్ ఫంక్షన్ హాల్, డ్యూస్ విల్లాస్, బాబు ఖాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండు గంటల వరకు కోకగ పెట్, 250 యాడ్స్, బాబు ఖాన్ విల్లాస్, ఫుర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

గత పాలకుల వల్లే విద్యా వ్యవస్థ నిర్వీర్యం:ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కొత్తకోట, ఆగస్టు 9(ప్రభాత ఉదయం) గత పాలకుల వల్లే విద్య వ్యవస్థ ను భ్రష్టు పట్టించారని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం అనే కార్యక్రమంలో భాగంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ముఖ్య అతిథులుగా హాజరై పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించి, పాఠశాల ఆవరణంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం, కార్యక్రమాన్ని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటాలని చెప్పారు.గత పాలకులు ఏడు లక్షల కోట్లు అప్పులు చేసి దోసుకున్నారే తప్ప విద్య,వైద్యాన్ని రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకునే పాపాన పోలేదనిచెప్పారు. ప్రత్యేకంగా బాలికల పాఠశాలలో టాయిలెట్స్, క్లాసు రూమ్స్, సైన్స్ ల్యాబ్,చిన్నచిన్న మౌలిక వసతులు కూడా గత పాలకులు కల్పించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్య వైద్యం పట్ల మొదట గా విద్య పట్ల ప్రాధాన్యత ఇస్తున్నారని పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారని చెప్పారు, బాలికల హై స్కూల్ ను ఇదే ప్రాంగణంలో ఆరు నెలల లోపే భవనాన్ని నిర్మించి తీరుతానని విద్యార్థులకు ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో గవర్నమెంట్ స్కూల్లో గొప్ప గొప్ప చదువులు చదివిన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులను మంచి విద్యాబోధన అందించి తీర్చిదిద్దాలని కోరారు. అలాగే కొత్తకోట పట్టణంలో త్వరలోనే 50 పడకల ఆసుపత్రికి కూడా మంజూరు చేయిస్తానని చెప్పారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొత్తకోట,మదనాపురం మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్,చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ

పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజు, ఎంఈఓ కృష్ణయ్య, మున్సిపల్ చైర్మన్ సుకేశీనివిశ్వేశ్వర్, కాంగ్రెస్ నాయకులుపల్లెపాగుప్రశాంత్,బోయేజ్,కృష్ణారెడ్డి,బీచుపల్లి,పోతుల పల్లి శ్రీనివాసులు,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, వేముల శ్రీనివాసరెడ్డి, మిషేక్ ,సుభాష్, సందవెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ శశాంక్ కు కరచాలనం చేస్తున్న మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు దండు ఇస్తారి

రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి: దండు ఇస్తారి

కలెక్టర్ శశాంక్ ను కోరిన సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి

శంషాబాద్, ఆగస్టు 9(ప్రభాత ఉదయం) రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంకును శంషాబాద్ మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు, సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి కోరారు. గత అనేక నెలలుగ పెండింగ్ లో ఉన్న రెవిన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా శశాంక్ శుక్రవారం శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శశాంక్ ను కలిసి రెవిన్యూ సమస్యలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో సమస్యలను కలెక్టర్ కు వివరించారు. విరాసత్, మోటేషన్, కుటుంబ సభ్యుల మధ్య భూ పంపిణీ పరిష్కారాన్ని అమలు చేయడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని దండు ఇస్తారి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు . రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు విసిగివేసారి పోతున్నారని సుదూరంలో ఉన్న కలెక్టర్ కార్యాలయానికి తిరుగలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యలను తాను పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

కాచారం-జూకల్ రహదారిని మరమ్మతు చేయండి

జూకల్ మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

శంషాబాద్, ఆగస్టు 9(ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని జూకల్ – కాచారం రహదారి అధ్వానంగా మారిందని దానిని వెంటనే మరమ్మతు చేయాలని జూకల్ గ్రామ మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జూకల్ రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ పాస్ నిర్మాణం కొనసాగుతున్నందున ఆ రహదారిని రైల్వే అధికారులు మూసివేశారని దీనితో జూకల్ గ్రామస్తులు కాచారం మీదుగా ప్రయాణం చేయాల్సి వస్తుందని తెలిపారు. జూకల్ కాచారం రహదారి అడుగడుగున గుంతలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీనిని గమనించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. రైల్వే గేటు మూసివేయడంతో కాచారం రోడ్డుపై రాకపోకలు విపరీతంగా పెరిగిపోతాయని రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నందున వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజలకు సౌకర్యం కలిగించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జోక్యం చేసుకొని ఈ రోడ్డును వెంటనే బాగు చేయించాలని కోరారు.

మొక్కల పెంపకంలో పెద్ద తూప్రా ఆదర్శంగా నిలవాలి

మాజీ సర్పంచ్ వెంకటయ్య

శంషాబాద్,ఆగస్టు 9(ప్రభాత ఉదయం) మొక్కల పెంపకంలో పెద్ద తూప్రా గ్రామం మండలంలోనే ఆదర్శంగా నిలవాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్. శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం పెద్ద తూప్రా గ్రామంలోని డంపింగ్ యార్డ్ వద్ద పాఠశాల విద్యార్థులతో కలిసి 1000 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చిటికెల వెంకటయ్య మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉన్నదని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ ముందు మొక్కలను నాటి వాటిని బాధ్యతతో పెంచాలని ఆయన సూచించారు. గ్రామాలలో పచ్చదనం ఉంటేనే సకాలంలో వర్షాలు కురవడంతో పాటు స్వచ్ఛమైన గాలి లభిస్తుందని చిటికెల వెంకటయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేందర్ మాజీ ఉపసర్పంచ్ దిద్యాల వెంకటయ్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తకోట మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్

కొత్తకోట,ఆగస్టు9(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలసి నిర్మాణం లో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ లో శ్రీనివాస ఆటో కేర్, సాయి లక్ష్మీ దాబా, విశ్వ గాయత్రి శిల్ప నిలయం, శ్రీ. శ్రీనివాస మొబైల్ షాప్ ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి, అనంతరం పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆశీర్వదించారు.

భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలు

నాగుల పంచమి సందర్భంగా పుట్టలో పాలు పో స్తున్న మహిళలు

కొత్తకోట ,ఆగస్టు9(ప్రభాత ఉదయం) మండలంలోని కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వర దత్తదేవస్థానములో నాగ పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నాగపంచమిని పురష్కరించుకుని మహిళలు పెద్ద సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు పాలు పోశారు. అర్చకులు నాగదేవతలకు అర్చనలు చేసి మహామంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులు శ్రీకోటిలింగేశ్వరస్వామి ,శ్రీజ్ఞానాంబికదేవిని దర్శించుకొని అర్చనలు చేసుకొన్నారు.

గుర్రంగడ్డ బ్రిడ్జిని పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

నూతన బోటు ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గద్వాల ,ఆగస్టు9(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రభుత్వం సహకారంతో గుర్రంగడ్డ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి విధంగా కృషి చేస్తామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం. ఇటిక్యాల మండలం బీచుపల్లి లోని కృష్ణానది ఒడ్డున కృష్ణమ్మ తల్లికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుర్రం గడ్డ ప్రజల కొరకు ఏర్పాటుచేసిన నూతన బోటు ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే నాయకులు ప్రజలతో కలిసి కాసేపు బోటులో ప్రయాణించారు. ఎమ్మెల్యే కు మాజీ సర్పంచ్, మత్స్యకారుల శాఖ అధికారాలు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గుర్రం గడ్డ గ్రామంలోని నివసిస్తున్న ప్రజలకు రాకపోకల కొరకు బోటు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు వివిధ రకాల పనుల పైన, వ్యవసాయ సంబంధించిన పరికరాలను ఎరువులను కొనడానికి గద్వాలకు రావడానికి వారి కోసం బోటు ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా వారికి కోసం బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసరాన్ని బట్టి బోటు ను ఉపయోగించుకోవాలి నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నది కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి ,పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ విజయ్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ సర్పంచ్ బాలకృష్ణ రెడ్డి, మత్స్యకారుల శాఖ జిల్లా అధికారాలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నీలేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, గ్రామస్తులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ సమస్యలపై కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభికు నమస్కరిస్తున్న కౌన్సిలర్

కొత్తకోట ,ఆగస్టు 9(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీకి ప్రతి నెల 7 లక్షల, రూపాయల చొప్పున రావలసిన పట్టణ ప్రగతి నిధులు గత 16 నెలలనుండి రావడం లేదని ఈ మొత్తం కోటి పన్నెండు లక్షల వరకు నిధులు పట్టణానికి రావలసి ఉందని రాష్ట్ర ప్రభుత్వం నుండి వెంటనే విడుదల చేయించి పట్టణ సమస్యలను పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి 11వ వార్డ్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ శుక్రవారం వినతి పత్రాని అందజేశారు. ఈ సందర్భంగా భరత్ భూషణ్ మాట్లాడుతూ ... కొత్తకోట మున్సిపాలిటీ గత ప్రభుత్వం లో పట్టణానికి 20 కోట్లు మంజూరి అయిన విషయం పట్టణ ప్రజలందరికీ తెలిసిన విషయమే అని వీటిలోనుండి ఇప్పటి వరకు 6–7 కోట్ల, పనులకు మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని. కానీ మిగితా నిధుల రావడంలేదని చెప్పారు. ఎన్నికల కోడ్ కారణంగా మధ్యలో ఆగిపోయిన సిసి, రోడ్ పనులను చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు ఇప్పించి ఇట్టి పనులకు నిధులను మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం లో పేర్కొన్నారు.

చదువుతోనే ముందడుగు వేయాలి

ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి

గద్వాల ,ఆగస్టు9(ప్రభాత ఉదయం)విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితా దేవి అన్నారు. ఆదివాసుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మధ్యాహ్నం మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాలల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి మాట్లాడుతూ... హరిజనులు గిరిజనులు అనే తేడా రానివ్వవద్దని, అందరికీ సమానంగా బ్రతికే హక్కు ఉందన్నారు. బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, భావితరాలకు మీరే పునాదులని అన్నారు. చిన్న వయస్సులో పెళ్లి చేసుకుని ఇబ్బందులు పడవద్దని, ఇంటర్నెట్ సదుపాయాన్ని ఉపయోగించుకొని ఉన్నత స్థితికి చేరాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ శివ ప్రసాద్, యశోద, ప్రిన్సిపల్ వనజ, అడ్వకేట్ లక్ష్మన్న, ఏఎస్ఐ సి లక్ష్మయ్య పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సాధారణఎన్నికలను

నిర్వహించేందుకు సన్నద్ధం కావాలి

గద్వాల,ఆగస్టు9(ప్రభాత ఉదయం) రాబోవు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో ఎంపీడీవోలు, ఎంపీఓ లు, ఈ – పంచాయతీ ఆపరేటర్లకు గ్రామపంచాయతీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను రూపొందించడం పట్ల ఎన్నికలు నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో రూపొందించిన ఓటరు జాబితా ఆధారంగా గ్రామపంచాయతీ ఓటర్ లిస్టు తయారు చేయడం జరుగుతుందని, ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ టి – పోల్ లో గ్రామపంచాయతీ ఓటర్ జాబితా నుండి వార్డుల వారిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికలు విధులు నిర్వహించనున్న ప్రతి ఒక్కరు ఎలెక్షన్ పనులను నిబద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చేసేందుకు పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని, ఎట్టి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా T-Pollలో ఓటర్ లిస్ట్ మెర్జింగ్ జాగ్రత్తగా చేయాలనీ, నిర్లక్ష్యం వహిస్తే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్, శిక్షణ అధికారి రమేష్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓ లు, ఈ – పంచాయతీ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అంగన్వాడి టీచర్లు

ఎమ్మెల్యే కృష్ణమోహన్‌కి తమ సమస్యలపై వినతి పత్రం అందజేసిన అంగన్వాడీ టీచర్స్

గద్వాల, ఆగస్టు9(ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అంగన్వాడీ టీచర్స్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. హెల్పర్స్ %డ% టీచర్స్ లకు వేకెంట్ 8 ఏళ్ల నుండి ఇబ్బంది ఎదుర్కొంటున్నాం త్వరగా ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. రెండు apps పనిచేయకపోవడంతో ఇబ్బందిగా ఉన్నది రెండు కలిపి ఒక యాప్ గా ఏర్పాటు చేయాలని కోరారు. అంగన్వాడి సెంటర్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే ఉండే విధంగా పని భారం తగ్గించాలని కోరారు. బి ఎల్ ఓ డిపార్ట్మెంట్ లో తీసివేయాలి పని భారం ఎక్కువగా ఉన్నది.అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు యూనిఫాంలో ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని కోరారు. బి ఎల్ ఓ లకు ప్రభుత్వం నుండి రావలసిన వేతనాలు వెంటనే ఇప్పించగలరని. అంగన్వాడి భవనాలకు మౌలిక సదుపాయాలను కల్పించాలి అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో నూతన అంగన్వాడి భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఇందిరమ్మ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండండి

ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

కొత్తకోట, ఆగస్టు 9(ప్రభాత ఉదయం) ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి దగ్గర ఒక మొక్కను నాటాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఫ్రైడే సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 14 వ, వార్డు ఎస్సీ కాలనీ లో శుక్రవారం స్వచ్ఛదనం, పచ్చదనం అనే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డెంగు,మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు ఈ వర్షాకాలంలో ఎక్కువగా ప్రబోలుతున్న తరుణంలో ప్రజలు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిల్వలపై మూతలు ఉంచుకోవాలని చెప్పారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు ఎంతవరకు అవగాహన కల్పిస్తున్నారని అంగన్వాడి,ఆశ కార్యకర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుకేశిని విశ్వేశ్వర్, వార్డ్ కౌన్సిలర్ పద్మ అయ్యన్న,11వ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్, స్పెషల్ ఆఫీసర్ స్వర్ణసింగ్, మున్సిపల్ కమిషనర్ సూర్యకుమార్, సిఐటియు నాయకులు నిక్సన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌పిలకు కనీస వేతనం ఇవ్వాలని కలెక్టర్, ఎమ్మెల్యే లకు వినతి

కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్ పి లు

కొత్తకోట, ఆగస్టు 9,(ప్రభాత ఉదయం) ప్రభుత్వ పథకాలు తమ వంతుగా ప్రజలకు చేరవేస్తూ పనిచేస్తున్న ఆర్ పి రిసోర్స్ పర్సన్ లకు కనీస వేతనము 26,000 నెలకు ఇవ్వాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆర్ పి లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ పి లు మాట్లాడుతూ... ఆర్ పి లకు పని ఒత్తిడితో పాటు వేతనాలు గిట్టుబాటు కావడం లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం ద్వారా 10 లక్షలు, ఇన్సూరెన్స్ సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్, ఐడి కార్డులను, హెల్త్ కార్డులను, పిఎఫ్, ఈ ఎస్ ఐ, సౌకర్యం కల్పించి మూడు నెలల పెండింగ్ వేతనాలువెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఆర్పి లు పి జగదీశ్వర్ రెడ్డి, లావణ్య,సౌజన్య, పి సుజాత, ఏ పద్మ,పి సోనీ, లక్ష్మి, యాస్మిన్, స్వప్న, అంజున్,తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.